RNI No.APTEL/2011/38267

# ప్రత్యక్ష సాక్షి

తెలుగు దినపత్రిక

**విలేకరులు కావలెను**

ప్రత్యక్ష సాక్షి దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ ప్రాంతంలోని అన్ని జిల్లాలు మరియు నియోజకవర్గాల నుంచి పనిచేయుటకు విలేకరులు కావలెను. ప్రశ్నించే తత్వంతో పాటు నిజాన్ని నిర్భయంగా రాయగలిగే సత్తా ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సంప్రదించండి : సెల్ : 99892 88546

సంపుటి : 16 సంచిక : 058 బుధవారం 09-09-2026

ఎడిటర్ : కందుకూరి పరమేశ్వర్‌రావు, M.A. పేజీలు : 4 వెల : రూ2/-

## శాంతియుత నిరసనను సహించలేని రేవంత్ సర్కార్..

### మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం



**సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్**

కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ సబ్బండ వర్గాలు శాంతియుతంగా నిరసన తెలుపుతుంటే సహించ లేని రేవంత్ సర్కార్ అక్రమ నిర్బం ధాలు, అరెస్టులకు పాల్పడుతు న్నారు మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దాస్యం ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలనలో 420 హామీలను నిరసిస్తూ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. మహిళా ఎమ్మెల్యేలపై దాడికి నిరసనగా రాస్తారోకో మరియు దిష్టిబొమ్మ దానం చేశారు 1000 రోజుల పాలనలో రేవంత్ సర్కార్ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిని 1000 రెట్లు కిందకు దించా రు.కాంగ్రెస్ పార్టీ 100 రోజులో ఆమలు చేస్తాం అని 1000 రోజులు దాటినా రూపం దాల్చాని 6 గ్యారంటీలు 420 హామీలు.6 గ్యారం టీలు 420 హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరిస్తుంటే ప్రజల పక్షాన నిలబడి బీఆర్ఎస్ పార్టీ పోరు బాటకు బయలు దేరింది. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ గారి పిలుపు మేరకు 2 తేదీ నుంచి కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతూ నిరసన తెలుపుతున్నాం. విద్యార్థులు నుంచి మొదలు వృద్ధుల వరకు రేవంత్ రెడ్డి పాలనను అసహ్యించు కుంటు న్నారు.విద్యార్థులు ఫీజు రీయింబర్స్మెంట్, యువత ఉద్యోగలు, కార్మికులకు ఉపాధి అవకాశాలలో, వృద్ధులకు, వికలాంగులకు పెన్షన్ లను ఇవ్వడంలో రేవంత్ సర్కార్ విఫలమైంది.స్వాతంత్ర్య దేశంలో కోట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అఘాయిత్యాలకు అంతు లేకుండా పోతుంది.నిన్న సాక్షా తూ అసెంబ్లీ ఆవరణలో మహిళా ఎమ్మెల్యేలు మాజీ హోం మంత్రి సబితక్క మరియు సునితక్క పై రేవంత్ రెడ్డి ప్రభుత్వం పోలీసులు వ్యవ హరించిన తీరు సమాజానికి సిగ్గు చేటు.నిన్న అసెంబ్లీలో సీనియర్ నాయకులు కడియం శ్రీహరి ఉపన్యాసం హాస్యా స్పదంగా ఉంది.కెసిఆర్ దళితులు పట్టించు కోలేదు అంటా...అయ్యా శ్రీహరి మీరు ఓడిపోయి మూలన కుర్చుంటే గల్లీ లో ఉన్న మిమ్మల్ని ఢిల్లీలో కుర్చోబెట్టింది కెసిఆర్.దళిత నాయకులైన మిమ్మల్ని ఉప ముఖ్య మంత్రిని చేసింది కెసిఆర్ కాదా.సాటి దళితుడని చూడకుండా లేని పోని అభాండాలు వేసి రాజన్నను కించపరిచే తన డిప్యూటీ సీఎం పదవి ఎసరు పెట్టిన కన్నింగ్ కడియం శ్రీహరి అని ఆయన మండిపడ్డారు



## ప్రజాస్వామ్యంపై యువతకు అవగాహన అవసరం..

### వాగ్ మెన్, తెలంగాణ స్టేట్ మాక్ అసెంబ్లీలో విష్ణు రెడ్డి





**ప్రత్యక్ష సాక్షి వరంగల్ ప్రతినిధి**

బొల్లికుంటలోని వాగ్దేవి కళాశా లలో నిర్వహించిన వాగ్దేవి మోడల్ యునైటెడ్ నేషన్స్, తెలంగాణ స్టేట్ మాక్ అసెంబ్లీ కార్యక్రమానికి నిర్వాహకుల ఆహ్వానం మేరకు యువ నాయకుడు విష్ణు రెడ్డి హాజర య్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు.మోడల్ యునైటెడ్ నేషన్స్, మాక్ అసెంబ్లీ వంటి కార్యక్ర మాలు విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించ డంతోపాటు ప్రజాస్వామ్య వ్యవస్థపై అవగాహన కల్పిస్తా యని తెలిపారు.ప్రజా సమస్య లపై అధ్యయనం చేసి, వాటిపై బాధ్యతాయుతంగా చర్చించడం, భిన్నాభిప్రాయాలను గౌరవించడం వంటి అంశాలను విద్యార్థులు అలవర్చుకోవాలని సూచించారు.విద్యార్థి దశ నుంచే సమాజంలోని సమస్య లపై అవగాహన పెంచుకుని, వాటి పరిష్కారానికి ఆలోచించే దృక్పథాన్ని అలవర్చుకోవాలని చెప్పారు. విద్య, వైద్యం, ఉపాధి,పర్యావరణ పరిరక్షణ, మహిళా సాధికారత, యువత కు అవకాశాలు వంటి అంశా లపై యువత చైతన్యంతో ఉండాలని అన్నారు. భవిష్య త్తులో దేశ అభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించా లని ఆకాంక్షించారు. కార్యక్ర మంలో కళాశాల యాజమా న్యం, అధ్యాపకులు, విద్యా ర్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి..



**ప్రత్యక్ష సాక్షి రంగసాయిపేట**

తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను రేవంత్ సర్కార్ నెరవేర్చకుండా కాలయాపన చేస్తూ శాసనసభలో అడగడానికి వెళు న్న శాసనసభ్యులను మహిళా శాసనసభ్యులను గాయపరిచి అవమాన పరచడం సరైన విధానం కాదని రాష్ట్ర సరోగకి బోర్డు మెంబర్ బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు డాక్టర్ హరి రమాదేవి అన్నారు మంగళవారం రోజున 40వ డివిజన్లోని చెట్లోళ్ల గడ్డ వద్ద బిఆర్ఎస్ పార్టీ మాజీ కార్పొరేటర్ మరుపల్ల రవి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడినారు అధికారంలోకి రావడానికి అనేక హామీలు ప్రకటించి అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలు అమలు పరచకుండా అడిగేవారి ని అడగకుండా నిర్బంధం విధిస్తూ పోలీసులు అరెస్టులు చేయిస్తున్నారని ఆమె అన్నారు. మాజీ కార్పొరేటర్ మరుపల్ల రవి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి సాధ్యం కానీ హామీలు ప్రకటించి 6 గ్యారెంటీలు 420 హామీలు అమలు పరచకపోవడం వలన ప్రజలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి పాలన ఎప్పుడు పోతుందోనని ఎదురు చూస్తున్నారని ఆయన అన్నారు హామీలు నెరవేర్చాలని అసెంబ్లీలో అడగడానికి వెళ్తున్న శాసనసభ్యులను పోలీసులచే అడ్డగింపజేసి వారి ని గాయపరిచి మహిళా శాసన సభ్యులను అవమానపరచి వారు గొంతు నొక్కడానికి రేవంత్ సర్కార్ ప్రయత్నిస్తున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలుపరచకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మసూద్ మాట్లాడుతూ రేవంత్ సర్కార్ కక్షపూర్వకంగా వ్యవహరిస్తుందని ప్రతిపక్ష నాయకుల గొంతు నొక్కడానికి ప్రయత్నిస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వ తీరును ప్రజలు గమనిస్తున్నారన్నారు మహిళా శాసన సభ్యులను అవమాన పరచడం యావత్ తెలంగాణ ప్రాంత ప్రజలకు జరిగిన సంఘటనగా భావించవలసి వస్తుంది అని అన్నారు. మాజీ డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీం సుల్తానా మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఎవరైనా అడిగితే అట్టి వారిపై కేసులు అరెస్టులు చేయిస్తున్నారని నేటి కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజాస్వామ్యం మట్టిలో కలిసిపోయిందని ఆమె అన్నారు ధర్నాలో పాల్గొన్న సభ్యులందరూ రేవంత్ రెడ్డి పాలన పోవాలి కెసిఆర్ సర్కారు రావాలి నిరంకుశ పాలన చేస్తున్న రేవంత్ రెడ్డి గద్దె దిగాలని రేవంత్ రెడ్డి డౌన్ డౌన్ అని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు ఇట్టి ధర్నా కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ కార్పొరేటర్ మరుపల్ల భాగ్యలక్ష్మి మర్రి శ్రీనివాస్ పోలేపాక రాజన్ బాబు మరుపల్ల గౌతం అంకం దేవానంద్ గోనె మధు గుల్ల పెల్లి కర్ణ అస్మా ఎలుగల మానస ఈగ అరుణ ఆవునూరి చిన్న సునీత కట కం ప్రియాంక చెల్పూరి మంజుల పేర్న రవి వెంగళ రాజనర్సు నరిగే సదానందం కుండె సదానందం క్యాతం రాజేందర్ లుఉన్నారు

## బీజేపీ సర్కారుది సవతి తల్లి వైఖరి..

### వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య



**సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్**

దళితులు, ఆదివాసీల హక్కు లు, ఆత్మగౌరవం, సంక్షేమం కోసం పార్లమెంట్ లోనూ, వెలుపలా సమష్టిగా పోరాటం చేయాలని ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన ఎంపీలు నిర్ణయించి నట్లు వరంగల్ పార్లమెంట్ సభ్యు రాలు డాక్టర్ కడియం కావ్య తెలిపారు. న్యూఢిల్లీలోని ఇందిరా భవన్ ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో సోమవారం జరిగిన సమావేశంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు.ఈ సమావేశంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఎస్సీ, ఎస్టీ వర్గాలను నిర్లక్ష్యం చేస్తోందని అన్నారు. దళితులు, ఆదివాసీలపై దాడులు పెరుగుతున్నా.. వారి సంక్షేమానికి కేటాయించే నిధులను తగ్గించడం ఆందోళ నకరమన్నారు. ఎస్సీ, ఎస్టీల పట్ల ఎన్డీఏ ప్రభుత్వం సవతి తల్లి వైఖరి అవలం బిస్తోందని విమర్శించారు.

కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ నాయకత్వంలో ఎస్సీ, ఎస్టీ సమస్యలను పార్లమెంట్‌లో బలంగా లేవనెత్తడంతో పాటు.. అవసరమైతే ప్రజల మధ్యకు వెళ్లి పోరాటం చేస్తామని ఎంపీ డా. కడియం కావ్య స్పష్టం చేశారు.మల్లికార్జున ఖర్గే పర్యటన అనంతరం హల్ద్వానీలో చోటుచేసుకు న్నట్లు వెల్లడైన 'శుద్ధీకరణ' ఘటనను సమావేశం తీవ్రంగా ఖండించింది. ఇది దళితుల ఆత్మగౌరవానికే కాకుండా సమానత్వం, గౌరవం, అంట రానితనం నిర్మూలన వంటి రాజ్యాంగ విలువలకు విరుద్ధ మని ఎంపీ డా. కడియం కావ్య అన్నారు.ఘటనకు బాధ్యులపై ఉత్తరాఖండ్ ప్రభుత్వం కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించ కపోతే ఆర్ఎస్ఎస్, ఇతర మతతత్వ శక్తులకు వ్యతిరేకంగా ప్రజా స్వామ్య పద్ధతిలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరిం చారు.ఈ అంశంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిసి సంయుక్త వినతిపత్రం సమర్పిం చాలని సమావేశంలో నిర్ణయిం చారు. ఎస్సీ, ఎస్టీల గౌరవం, హక్కు లు, రాజ్యాంగ పరిరక్షణ కోసం ఎంపీలంతా ఐక్యంగా ముందు కు సాగాలని వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య పిలుపు నిచ్చారు.

## ప్లాస్టిక్ కవర్స్ నిషేధంపై అవగాహన కార్యక్రమం..

**టి.సత్యనారాయణ గౌడ్ ప్రత్యక్ష సాక్షి రిపోర్టర్ మంథని రూరర్**

పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం మున్సిపల్ ఆఫీస్ ఆవరణలో. మంథని పట్టణ వివిధ వ్యాపారస్తులకు ప్లాస్టిక్ కవర్లపై అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క వ్యాపారి ప్లాస్టిక్ కవర్లను వాడకూడదని అలానే చెత్తా చెదారం షాప్ల ముందర వెయ్యకూడదని మున్సిపల్ సిబ్బందిలకు సహకరించాలని వారికి తెలపరిచారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మనోహర్ రెడ్డి, వైస్ చైర్మన్ సహేందర్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు వంశీ, రాజు పట్టణ వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు..





## యోగా క్రీడాకారులను అభినందించిన ఉపాధ్యాయులు



**ప్రత్యక్ష సాక్షి రంగసాయిపేట**

జిల్లా స్థాయి యోగా పోటీ లలో జిల్లా పరిషత్ హై స్కూల్ ఒంటిమామిడిపల్లి విద్యార్థినులు విశేష ప్రతిభ కనబరిచారు ఈ సందర్భం గా మంగళవారం రోజున అవంతిక షాన్వి శ్రీ లక్ష్మి ప్రసన్న, వీరు ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించి, రాష్ట్ర స్థాయి యోగా పోటీ లకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా విజేతలను స్కూల్ కమిటీ చైర్మన్ మోహన్ ప్రధానోపాధ్యా యులు మంద సదానందం వ్యాయామ ఉపాధ్యాయు డు గణేష్ తెలంగాణ రాష్ట్ర యోగ అసోసియేషన్ ఉపాధ్యక్షులు బొలిశెట్టి కమలా కర్ ప్రత్యేకంగా అభినందిం చారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యా భ్యాసంలోనూ, క్రీడల్లోనూ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## ఉపిహెచ్ సి అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ఏన్ మ లకు ట్యాబ్ లను పంపిణీ చేసిన కలెక్టర్




**టి. సత్యనారాయణ గౌడ్ ప్రత్యక్ష సాక్షి రిపోర్టర్ మంథని రూరల్**

యూపీహెచ్ సి అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ఏన్ మ్ లకు పెద్దపెల్లి సమీకృత జిల్లా సముదాయం కార్యాలయం లోని తన ఛాంబర్ లో మంగళవారం ట్యాబ్ లను పంపిణి చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష,ఈ కార్యక్రమం లో కలెక్టర్, జిల్లా వైద్య అధికారిణి వై పవిత్ర, వైద్య సిబ్బంది, ఏన్ మ్ లు పాల్గొన్నారు.

## సభాధ్యక్ష స్థానంలో శాసన సభను నడిపించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**ప్రత్యక్ష సాక్షి... హైదరాబాద్ ప్రత్యేక ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర శాసనసభ సమావేశాల్లో స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే, మాజీ ఉప ముఖ్య మంత్రి కడియం శ్రీహరి ప్యానల్ స్పీకర్ హోదాలో సభాధ్యక్ష స్థానంలో ఆసీనులై సభను నడిపించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.?సభ సమర్థవంతంగా సాగేందుకు ప్యానల్ స్పీకర్ గా స్పీకర్ స్థానంలో అనుభవ జ్ఞుడైన ఎమ్మెల్యే కడియం శ్రీహరి కూర్చున్నారు. అనం తరం సభలో వివిధ ప్రజాస మస్యలపై జరిగిన చర్చలను ఆయనకు ఉన్న అనుభవంతో చాక చక్యంగా నిర్వహించారు. సభా నియమావళికి కట్టుబడి, ప్రతిపక్ష,అధికార పక్ష సభ్యు లకు తగిన సమయాన్ని ఇస్తూ సభను ఎంతో గౌరవ ప్రదంగా నడిపించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహా బిఆర్ఎస్ నాయకులు తాత మధు, నవీన్ లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, బిఆర్ఎస్ నాయకుల ప్రవర్తనకు బాధ్యత తీసుకొని కేసీఆర్ క్షమాపణ చెప్పాలని ప్రవేశపెట్టిన తీర్మాణాన్ని ఏకగ్రీవంగా అమోదించారు.?మాజీ మంత్రి గా,ఉప ముఖ్య మంత్రిగా, ఎంపీగా



ఎన్నో ఏళ్ల సుదీర్ఘ రాజకీయ పరిజ్ఞానం కలిగిన కడియం శ్రీహరి సభాధ్యక్ష హోదాలో చూపిన సామర్థ్యం, క్రమశిక్షణ ఆయన పార్లమెంటరీ అనుభవానికి అద్దం పట్టాయి. స్పీకర్ స్థానంలో ఆయన సభను నిర్వహించిన తీరును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, పలువురు ఎమ్మెల్యేలు ప్రత్యేకంగా అభినందించారు.

## పిల్లలకు కొత్త నైపుణ్యాలు నేర్పిద్దాం..

3లో

# అసెంబ్లీ వద్ద ఘటనపై జాతీయ మహిళా కమిషన్‌కు వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య ఫిర్యాదు..



**సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్**

తెలంగాణ అసెంబ్లీ ప్రాంగణం వద్ద మహిళా పోలీసుల పట్ల బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు వ్యవహరించిన తీరుపై వరంగల్ పార్లమెంట్ సభ్యు రాలు డాక్టర్ కడియం కావ్య తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సెప్టెంబరు 7న గేట్ నంబర్ 3 వద్ద చోటుచేసుకున్న ఘటనపై జాతీయ మహిళా కమిషన్ (ఎన్‌సీడబ్ల్యూ)కు ఫిర్యాదు చేశారు. మహిళా పోలీసుల గౌరవం, భద్రతకు భంగం కలిగించేలా వ్యవహరిం చిన వారిపై తక్షణమే విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకో వాలని కోరారు.

రాజకీయ పోరాటం పేరుతో మహిళలను అవమానిస్తారా?

అధికారంలో ఉన్నా.. ప్రతిపక్షం లో ఉన్నా ప్రజాప్రతినిధులు హుందాతనంతో వ్యవహరిం చాల్సిన బాధ్యత ఉందని ఎంపీ పేర్కొన్నారు. ప్రజాస్వా మ్య పద్ధతిలో నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికీ ఉన్నప్ప టికీ, విధుల్లో ఉన్న మహిళా పోలీసుల పట్ల దురుసుగా వ్యవహరించడం,వారిని అవమానించేలా వ్యాఖ్యలు చేయడం ఎంతమాత్రం సమర్థనీయం కాదని స్పష్టం చేశారు.విధుల్లో ఉన్న మహిళా సిబ్బందినే లక్ష్యంగా చేసు కోవడం దారుణం..మహిళా పోలీసులను ఉద్దేశించి అసభ్యకర, లింగ వివక్షతో కూడిన వ్యాఖ్యలు చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. కొందరు బీఆర్ఎస్ నేతలు చొక్కాలు విప్పి బనియన్లతో మహిళా పోలీసులకు సమీపం లో నిలబడటం,భద్రతా వల యాన్ని ఛేదించే ప్రయత్నంలో తోపు లాట చోటుచేసుకోవడం తీవ్ర ఆందోళనకరమని ఎంపీ డా. కడియం కావ్య పేర్కొన్నా రు.మహిళల ఆత్మగౌరవంతో ఆటలా? మహిళల గౌరవం, ఆత్మగౌరవాన్ని కాపాడాల్సిన ప్రజాప్రతినిధులే అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తే సమాజానికి ఎలాంటి సందేశం వెళ్తుందని ఎంపీ ప్రశ్నించారు. మహిళా పోలీసులపై జరిగిన ట్లు పేర్కొన్న దురుసు ప్రవర్తన ను రాజకీయ అంశంగా కాకుండా మహిళల గౌరవం, హక్కులకు సంబంధించిన తీవ్రమైన అంశంగా చూడాలని ఎన్‌సీడబ్ల్యూను కోరారు.

ఎన్‌సీడబ్ల్యూ తక్షణమే స్పందించాలి...

మీడియాలో ప్రసారమైన కథనాలు, వీడియో ఆధారాలు, అధికారిక సమాచారాన్ని పరిశీలించి జాతీయ మహిళా కమిషన్ సుమోటోగా స్పందించాలని ఎంపీ విజ్ఞప్తి చేశారు. తెలంగాణ డీజీపీ, హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌లకు సమగ్ర దర్యాప్తు కోసం ఆదేశాలు ఇవ్వాలని కోరారు. సంబంధిత ప్రజా ప్రతినిధులను కమిషన్ ఎదుట హాజరుపరిచి వివరణ తీసుకోవాలని సూచించారు. రాజకీయ నిరసనలు, ఆందోళ నల సమయంలో మహిళా పోలీసుల పట్ల ఎలాంటి అవమానకర ఘటనలు పునరావృతం కాకుండా కఠిన మార్గదర్శకాలు జారీ చేయాలని ఎంపీ డా. కడియం కావ్య కోరారు. చట్టాన్ని అమలు చేసే మహిళా సిబ్బందినే బెదిరించే లేదా అవమానించే పరిస్థితులు ప్రజాస్వామ్యంలో ఉండకూడ దని స్పష్టం చేశారు.

# శ్రీవారి సన్నిధిలో మాజీ ఎమ్మెల్యే చల్లా దంపతులు..



**సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్**

పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తన పుట్టినరోజు సందర్భంగా మంగళవారం ఉదయం కుటుంబసమేతంగా తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామివారిని దర్శించుకు న్నారు.ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు పొందారు. శ్రీవారి కృపాకటాక్షాలతో పరకాల నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషా లతో, ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామి వారిని ప్రార్థించినట్లు చల్లా ధర్మారెడ్డి తెలిపారు. అనంతరం స్వామి వారి తీర్థప్రసాదాలను స్వీకరిం చారు.

చల్లా ధర్మారెడ్డికి...జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కేటీఆర్... పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి జన్మదినాన్ని పురస్క రించుకుని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పుష్పగు చ్ఛం అందజేయడంతో పాటు ప్రత్యేక లేఖ ద్వారా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. లేఖలో చల్లా ధర్మారెడ్డి పార్టీ బలోపేతానికి చేస్తున్న కృషిని, పార్టీ పట్ల ఆయనకున్న అంకితభావాన్ని కేటీఆర్ అభినందించారు.ఆయన ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.కేటీఆర్ స్వయంగా పుష్పగుచ్ఛం అందించి, లేఖ ద్వారా శుభాకాంక్షలు తెలియజేయడం పట్ల చల్లా ధర్మారెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. తనపై చూపిన ఆప్యాయత, అభిమానానికి కేటీఆర్‌కు కృతజ్ఞతలు తెలి పారు. పార్టీ కోసం మరింత అంకితభావంతో పనిచేస్తూ ప్రజలకు సేవ చేస్తానని పేర్కొన్నారు.

# పోచారంపై అనుచిత వ్యాఖ్యలు.. బాజిరెడ్డిపై పోతంగల్ మండల కాంగ్రెస్ నేతల మండిపాటు..



**యాదవ రావు ప్రత్యక్ష సాక్షి పోతంగల్**

నిజాంబాద్ జిల్లా పోతంగల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మంగళవారం రోజున ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పోచారం శ్రీనివాస్ రెడ్డిపై బాజిరెడ్డి గోవర్ధన్ చేసిన అనుచిత వ్యాఖ్యలపై పోతంగల్ మండల కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా మండిపడ్డారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న సీనియర్ నాయకుడిపై వ్యక్తిగతంగా అవమానకర వ్యాఖ్యలు చేయడం రాజకీయ సంస్కృతికి తగదని వారు ఖండించారు. వ్యక్తిగత విమర్శలు సరికాదని వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని క్షమాపణలు చెప్పాలి అని ఖండించారు. ఈ సందర్భంగా పోతంగల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పుప్పాల శంకర్ మాట్లాడుతూ.. పోచారం శ్రీనివాస్ రెడ్డి ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ప్రజలకు అందుబాటులో ఉంటూ సుదీర్ఘకాలంగా రాజకీయాల్లో సేవలందించిన సీనియర్ నాయకుడని పేర్కొన్నారు. అలాంటి నాయకుడిపై గౌరవం లేకుండా వ్యక్తిగత విమర్శలు చేయడం బాజిరెడ్డి గోవర్ధన్ స్థాయికి తగదని అన్నారు.

రాజకీయంగా అభిప్రాయ భేదాలు, విమర్శలు సహజమేనని, అయితే ప్రజా సమస్యలు, అభివృద్ధి అంశాలపై నిర్మాణాత్మకంగా చర్చించాల్సిన సమయంలో వ్యక్తిగత విమర్శలకు దిగడం సమంజసం కాదని శంకర్ అన్నారు. నాయకులు పరస్పర గౌరవాన్ని కాపాడుకుంటూ హుందాగా రాజకీయ విమర్శలు చేసుకోవాలని సూచించారు.

వెంటనే వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి.. పోచారం శ్రీనివాస్ రెడ్డిపై బాజిరెడ్డి గోవర్ధన్ చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని, బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని పోతంగల్ మండల కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. సీనియర్ నాయకుల గౌరవానికి భంగం కలిగించే వ్యాఖ్యలను ఇకపై పునరావృతం చేయకుండా రాజకీయ విలువలను పాటించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గంధపు పవన్, మాజీ ఎంపీటీసీ కేశ వీరేశం, సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు షాజీ పటేల్, మాజీ సర్పంచ్ ఎజాజ్ ఖాన్, పోతంగల్ మాజీ సర్పంచ్ వర్ణిశంకర్, మాజీ ఏఎంసీ చైర్మన్ నేరేడు గంగాధర్, ఫుల్కంటి సాయిలు, ధనరాజ్, గంధపు దత్తు, సురారెడ్డి, లింగం, సంజు, మన్సూర్ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కూచిరాజ్‌పల్లె ప్రజల సమస్యకు పరిష్కారం

## నూతన బస్టాండ్ నిర్మాణానికి కృషి

## మంత్రి శ్రీధర్ బాబుకు గ్రామస్తుల కృతజ్ఞతలు

**లక్ష్మణ్ ప్రత్యక్ష సాక్షి మంథని**

మంథని మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు కూచిరాజ్‌పల్లెలో బస్టాండ్ లేకపోవడంతో కొన్నేళ్లుగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రయాణికులు రోడ్లపైనే బస్సుల కోసం వేచి ఉండాల్సిన పరిస్థితి ఉండేది. ప్రజల ఇబ్బందులను గుర్తించి నూతన బస్టాండ్ నిర్మాణానికి కృషి చేసిన రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు, మున్సిపల్ వైస్ చైర్మన్ సయేందర్ రెడ్డికి వార్డు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల రోజువారీ ప్రయాణ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని నూతన బస్టాండ్ నిర్మాణానికి చర్యలు చేపట్టడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. బస్టాండ్ అందుబాటులోకి వస్తే కూచిరాజ్‌పల్లెతో పాటు పరిసర ప్రాంతాల ప్రయాణికులకు కూడా ఎంతో సౌకర్యంగా ఉంటుందని తెలిపారు. ఎన్నో ఏళ్లుగా పరిష్కారం



కోసం ఎదురుచూస్తున్న సమస్యను గుర్తించి బస్టాండ్ నిర్మాణానికి చొరవ చూపిన మంత్రి శ్రీధర్ బాబు, వైస్ చైర్మన్ సయేందర్ రెడ్డికి వార్డు ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ తాతా మధుపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలి..



**ప్రత్యక్ష సాక్షి కోరుట్ల**

టీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మొదటి నుంచి దళిత వ్యతిరేకేనని, రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై బీఆర్ఎస్ నేతలు చేసిన అనుచిత అవమానకర వ్యాఖ్యలపై కేసీఆర్ నిరుమెదపకపోవడంతో మరోసారి బహిర్గతమైశీదని మాదిగ లాయర్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు బొడ్డు నరేష్ అన్నారు. ప్రజా స్వామ్య వ్యవస్థలో అసెంబ్లీ స్పీకర్ పదవికి ప్రత్యేకస్థానం ఉంటుందని అలాంటి రాజ్యాంగ బద్ధమైన పదవిలో ఉన్న స్పీకర్ పై వ్యక్తిగత విమర్శలు, అనుచిత వ్యాఖ్యలు చేయడం ప్రజా స్వామ్య విలువలను అవ మానించడమేనని, రాజ కీయ నాయకులు విమర్శలు చేసుకునే హక్కు ప్రజాస్వా మ్యంలో ఉందని హుందా తనంగా కాక వ్యక్తిగత అసభ్యకరమైన వ్యాఖ్యలు చేయడం హేయమైనవని బొడ్డు నరేష్ పేర్కొన్నారు.

బీఆర్ఎస్ నేతలు తమ వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు బహి రంగంగా క్షమాపణ చెప్పా లని డిమాండ్ చేస్తూ వారి మీద ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ సమావేశాల తొలిరోజు అసెంబ్లీ ఆవరణలో సోమ వారం చోటుచేసుకున్న పరిణామాలపై మంగళ వారం మాదిగ లాయర్ ఫెడరేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు బొడ్డు నరేష్ తీవ్రంగా స్పందించారు. తాతా మధు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించాలని, స్పీకర్ స్థానాన్ని కించపరిచేలా వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నరేష్ డిమాండ్ చేశారు.శాసనసభ స్పీకర్ పదవికి ఉన్న గౌరవాన్ని ప్రతి ఒక్కరూ కాపాడాల్సిన బాధ్యత ఉందని మాదిగ లాయర్ ఫెడరేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు బొడ్డు నరేష్ పేర్కొన్నారు.

# కాంగ్రెస్ సీనియర్ నాయకులు కట్కూరి రవి మాతృమూర్తి మృతి..

## పూలమాల వేసి నివాళులర్పించిన డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి

**ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్**

పరకాల నియోజకవర్గం, జి డబ్ల్యు ఎం సి 15వ డివిజన్ గొర్రెకుంట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కులు కట్కూరి రవి మాతృ మూర్తి కీ.శే. కట్కూరి సుగుణ (మంగళవారం) కన్నుమూశారు విషయం తెలుసుకున్న హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్య క్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి గొర్రెకుంటలోని వారి గృహానికి చేరుకుని, సుగుణ భౌతిక కాయానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కట్కూరి రవి మరియు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన గాఢ సానుభూతిని తెలియ



జేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముఖ్య కార్యక ర్తలు మరియు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

# ఉప సర్పంచ్ల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలి..

## అక్రమంగా అరెస్టు చేయడం అమానుషం



**పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి**

మందమర్రి ఉప సర్పంచ్ల హక్కుల కోసం శాంతియుతంగా అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న నాయకులను అక్రమంగా నిర్బంధించడం ప్రజాస్వామ్య విరుద్ధంని ఉప సర్పంచ్ల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు బొట్ల కార్తీక్ పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్రంలోని ఉప సర్పంచ్ల హక్కుల సాధన కోసం చేపట్టిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి మందమర్రి మండలం నుంచి వివిధ గ్రామాల ఉప సర్పంచ్లు, ఉప సర్పంచ్ల ఫోరం నాయకులు,బయలుదేరారుఈ సందర్భంగా మందమర్రి మండల ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు గిర్నాటి జనార్ధన్,వివిధ గ్రామాల ఉప సర్పంచ్లను రామకృష్ణాపూర్, మందమర్రి పోలీసులు పోలీస్ స్టేషన్లలో నిర్బంధించారు. ఉప సర్పంచ్లు ప్రభుత్వం వద్ద ఏ వ్యక్తిగత ప్రయోజనాల కోసం, ఏ రాజకీయ లబ్ధి కోసం వెళ్లడం లేదని గ్రామ ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులుగా తమకు రాజ్యాంగబద్ధంగా రావాల్సిన కనీస హక్కుల కోసం మాత్రమే శాంతియుతంగా తమ గొంతును వినిపించడానికి బయలుదేరారని వారన్నారు.

# చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలి..

## ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధనకు సెప్టెంబర్ 10న మహా ధర్నా..



**సాయి ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్**

తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగు లు, గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్ల దీర్ఘకాలికంగా పెండిం గ్‌లో ఉన్న న్యాయమైన డిమాండ్ల సాధన కోసం తెలంగాణ గవర్నమెంట్ ఎంప్లాయీస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 10, 2026న నిర్వహించనున్న "చలో హైదరాబాద్ -- మహా ధర్నా" కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియే షన్, హన్మకొండ మరియు వరంగల్ జిల్లాల కమిటీ పిలుపునిచ్చింది.చలో హైదరాబాద్ కార్యక్రమం విజయవంతం చేయడానికి సంబంధించి సన్నాహక సమావేశం మరియు పోస్టర్ ఆవిష్కరణ మంగళవారం సెప్టెంబర్ 8న హన్మకొండ లోని టీజీఓస్ భవన్‌లో నిర్వహిం చారు.ఈ సందర్భంగా టీజీవోస్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్య క్షులు మరియు టీజీఈ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి ఎన్నమనేని జగన్ మోహన్ రావు మాట్లా డుతూ...రాష్ట్ర ముఖ్యమంత్రి గారు తమ పార్టీ మానిఫెస్టో లో ఇచ్చిన హామీ ప్రకారం నాయ కులకు గత సంవత్సరం చర్చల సంద ర్భంగా ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం వెంటనే పెండింగ్ డి ఎ లను విడుదల చేసి పిఆర్సి ని అమలు చేయాలని, ఉద్యోగుల మరియు పెన్షనర్ల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకుని ముఖ్యమంత్రి సూచన ప్రకారం ఆందోళన కార్యక్రమాలు వాయిదా వేసుకున్నామని అయినా మా న్యాయమైన సమస్యలను రెండున్నర సంవత్సరాలు దాటిన తర్వాత కూడా ఉద్యోగులు ఉపాధ్యా యులు, కార్మికులు, పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్న దని, ఉద్యోగుల కాంట్రిబ్యూషన్ తో ప్రారంభం అయిన నూతన ఈ హెచ్ ఎస్ సమర్థవంతంగా అమలు చేసేందుకు ఏ విధమైన చర్యలు చేపట్టలేదు. అదేవిధంగా ఈ మధ్య కాలంలో కొంతమంది ప్రజాప్రతినిధులు మరియు ఐఏఎస్ అధికారులు ఉద్యో గుల మనోభావాలు దెబ్బతినే విధంగా చులకనగా మాట్లాడు చూ కించపరిచే సంఘటనలు జరుగుచున్న సందర్భంలో ముఖ్యమంత్రి జోక్యం చేసుకొని ఉద్యోగుల ఆత్మగౌరవం కాపాడేందుకు చర్యలు తీసుకోవాలని లేనిచో టిజిఈ జెఎసి మరో ఉద్యమా నికి సన్నద్ధం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డిజిఓ హన్మకొండ, వరంగల్ అధ్యక్ష, కార్యదర్శులు ఆకవరం శ్రీనివాస కుమార్, పిఎస్ ఫణి కుమార్, డాక్టర్ ప్రవీణ్ కుమార్ డాక్టర్ రాజేష్ రెడ్డి, టీజీవో రాష్ట్ర కార్యద ర్శులు కోలా రాజేష్ కుమార్, కిరణ్ కుమార్ గౌడ్, అస్నాల శ్రీనివాస్ తదితరులు మాట్లాడుతూ..ఉద్యోగుల పెండింగ్ డిమాండ్ల సాధనే లక్ష్యంగా చలో హైదరాబాద్ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి పెద్ద సంఖ్యలో, అధికారులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు మరియు పెన్షనర్లు పాల్గొనా లని కోరారు. ప్రధాన డిమాండ్లు..2వ వేతన సవరణ సంఘం నివేదికను వెంటనే అమలు చేసి, 01.07.2023 నుండి 51% ఫిట్‌మెంట్ మంజూరు చేయాలి.

ఉద్యోగులు, పెన్షనర్లకు పెండింగ్‌లో ఉన్న 6 డీఏలను వెంటనే విడుదల చేయాలి. సుమారు రూ.10,000 కోట్ల మేర పెండింగ్‌లో ఉన్న ఉద్యోగులు, పెన్షనర్ల బిల్లులను వెంటనే చెల్లించాలి.ప్రతి నెలా కనీసం రూ.2,000 కోట్ల చొప్పున పెండింగ్ బిల్లులను చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలి.సిపిఎస్ ను రద్దు చేసి, పాత పెన్షన్ విధానం ను పునరుద్ధరించాలి.ఉద్యోగులు, పెన్షనర్ల కోసం కొత్త ఉద్యోగాల హెల్త్ స్కీను పూర్తిస్థాయిలో అమలు చేయాలి.ఉద్యోగ సంఘాలకు గుర్తింపు పునరు ద్ధరించి, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సంఘాలతో చర్చలు జరపాలి.ఉద్యోగులు, ఉపాధ్యాయులకు సంబంధిం చిన ఇతర దీర్ఘకాలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలి.ఈ కార్యక్రమంలో హనుమకొండ మరియు వరంగల్ యూనిట్ల కార్యవర్గ సభ్యులు రఘుపతి రెడ్డి, చేతన్ రెడ్డి, రవి ప్రసాద్, మాధవరెడ్డి, వినోద్ ,సతీష్, విక్రమ్, శరత్ మరియు పలువురు ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# పిల్లలకు కొత్త నైపుణ్యాలు నేర్పిద్దాం



ప్రస్తుత కంప్యూటర్ యుగంలో ఉన్న మనతోపాటుగా ప్రపంచమంతా ఉరుకులు పరుగులతో కూడిన జీవితంలో సతమతమవుతున్నాం. కెరీర్, ఉద్యోగం, వ్యాపారం ఇలా కారణాలేమైనా వాటిని అందుకునే క్రమంలో పిల్లల పట్ల ఒకింత నిర్లక్ష్య ధోరణిని ప్రదర్శిస్తూనే ఉన్నాం. వాళ్లే స్వయం శక్తితో ఎదుగుతారనే భరోసా కావొచ్చు. ప్రతిదీ నేర్చుకుంటారనే నమ్మకమైనా ఉండొచ్చు. ఇంటిల్లిపాదీ ఇలా ఉరుకులు పరుగులు తీస్తున్న క్రమంలో పిల్లల చదువు, పెంపకం, ఆరోగ్యం ఇలా అనేక అంశాలు ప్రభావితం అవుతూనే ఉన్నాయి. తల్లిదండ్రులు బిజీగా గడుతున్న సమయంలో పిల్లలు మొబైల్‌ఫోన్లకు అలవాటు పడి వాటికి బానిసలుగా మారుతున్నారు. ఏదో కొద్దిసేపైతే ఫర్వాలేదు. ఖాళీ దొరికినప్పుడల్లా ఫోన్లతో వాళ్లు కూడా గడిపేస్తుండటం నేడు అన్నిచోట్లా చూస్తున్నాం. ఫోన్ లేదా టీవీలకు పిల్లలు అతుక్కుపోవటం కొంచెం ఆందోళన కల్గించే విషయమే. ఫలితంగా రొటీన్ పనుల చట్రంలో ఇరుక్కుపోయి స్థూలకాయులు, మందమతులుగా పిల్లలు మారిపోయే ప్రమాదం ఉంది. ఇక్కడ ఎవ్వరినీ నిందించాల్సిన అవసరం లేదు.

నేటి రోజుల్లో ఇంట్లో భార్యాభర్తలు ఇద్దరూ ఉద్యోగాలు చేస్తుండటం తెలిసిందే. లేనిపక్షంలో కుటుంబ జీవనం గడవటం కష్టమవుతోంది. ఈ క్రమంలో పిల్లల పెంపకం విషయంలోనూ కాసింత ఓపిగ్గా తల్లిదండ్రులు కొంత శ్రద్ధ తీసుకుని వారిని సన్మార్గంలో నడిపించేందుకు కృషి చేస్తే మంచి ఫలితాలు వస్తాయి. తాము బిజీగా ఉంటున్నామనే పేరుతో పిల్లల పెంపకం, వారి జీవన విధానాన్ని గాలికొదిలేస్తే ఆ ప్రభావం వారి పెంపకం, వృద్ధి, వికాసంపై కూడా పడుతుంది. ప్రతిరోజూ ఎంతోకొంత సమయం పిల్లలకు కేటాయిస్తే వారి ఇబ్బందులు, సమాజపరంగా ఎదుర్కొంటున్న సమస్యలు, చదువుపరంగా కావాల్సిన అవసరతలు తెలుసుకుని పరిష్కరించటానికి అవకాశం ఉంటుంది. మరికొన్ని రోజుల్లో వేసవి సెలవులు రాబోతున్నాయి. ఈ సెలవుల్లో తమ పిల్లల ఆసక్తులను తెలుసుకుని, గమనించి తల్లిదండ్రులు తమ పిల్లలకు ఏదోఒక కొత్త నైపుణ్యాలను నేర్పిస్తే వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే అవకాశం ఉంటుంది.

నైతిక విలువలు : పిల్లలకు నీతికథలు, సూక్తులు, జాతీయాలు, మంచీచెడు గురించిన విచక్షణ గురించి సవివరంగా తెలియజేయాలి. ఎలా ఉండాలి? ఎలా ఉండకూడదు? కుటుంబంలోని పెద్దల పట్ల ఎలా ఉండాలనేది తెలియజేయాలి.

స్వయంగా నేర్చుకోవాలి : చిన్న కుటుంబాలు కావటంతో సమయంలేక పిల్లలకు ఫోన్లు ఇచ్చేస్తున్నాం. వారు యాంత్రిక జీవితానికి అలవాటు పడుతున్నారు. స్వతంత్రంగా ఆలోచించే శక్తి ఉండటం లేదు. యానిమేటెట్ లోకమే నిజమనుకునే పరిస్థితి ఉంది. ఇలా కాకుండా వారితో మమేకమై కొత్త విషయాలు నేర్పించాలి.

సృజనాత్మకత : పిల్లల్లో ఆల్‌రౌండ్ అభివృద్ధి చెందాలంటే వారి వయస్సుకు సరిపడినంత ఆలోచనా శక్తిని పెంపొందించాలి. తార్కికంగా ఆలోచించేలా ప్రోత్సహించాలి. సృజనాత్మకను తట్టి లేపాలి. కష్టం, సుఖం, లాభం, నష్టం, ఆనందం, దు:ఖం, గెలుపు, ఓటములు అనే నిజ జీవితాన్ని పరిచయం చేయాలి.

బాధ్యతను గుర్తుచేయాలి : కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయుల పాత్రల గురించి తెలియజేయాలి. వారి పట్ల ఎలా నడుచుకోవాలో వివరించాలి. క్రమశిక్షణగా ఉంటే ఒనగూరే ప్రయోజనాలు, లోపిస్తే వచ్చే దుష్పరిణామాలు తెలపాలి. ఏరోజు పాఠాలు అదేరోజు చదివేయటం, హోంవర్కులు పూర్తిచేయటం వంటివి ప్రోత్సహించాలి. దైనందిన కార్యక్రమాల్లో అలసత్వం ప్రదర్శించకుండా చూడాలి.

విచక్షణ పెంపొందించాలి : జీవితం అంటే అన్ని కల గలిపిన నిజ ప్రపంచమని పిల్లలకు తెలియజేయాలి. బయటా లేదా ఇంట్లో ఉన్న పెద్దవారితో పిల్లలను మాట్లాడించాలి. తద్వారా పిల్లలు జ్ఞానవంతులు అవటమే కాకుండా భాషా సంపదను కూడా వృద్ధి చెందించే వారవుతారు.

మానసిక వికాసం : పిల్లలు నేడు ప్రధానంగా ఎదుర్కొనే సమస్యల్లో మేథా సంపత్తిలోపం ఒకటి. దీని కోసం ఆటలు ఆడించాలి. చదరంగం (చెస్), చిన్న చిన్న గణిత ప్రశ్నల సాధన, ఏక చలరాశిలో సమీకరణల సాధన, చతుర్విద ప్రక్రియల మీద సాధన, గణన సామర్థ్యం అత్యంత ఆవశ్యమైంది. వీటిని నేర్పటం ద్వారా పిల్లలో ఆలోచనా శక్తి మెరుగుపడుతుంది.

తార్కికశక్తి పెరుగుదల : పిల్లలకు తర్కపరమైన జ్ఞానాన్ని వృద్ధి చెందేలా కృషిచేయాలి. సుడోకో, పదకేళి, పద చదరాలు, సంఖ్యా చదరాలు, పొడువు, విడుపులను నేర్పించటం ద్వారా వారికి తార్కిపరమైన ఆలోచనాశక్తి పెరుగుతుంది. తద్వారా జీవితంలో ఎదురయ్యే ఎంత పెద్ద సమస్యకైనా తార్కిక ఆలోచనా శక్తి దాని ద్వారా పరిష్కరించుకునే సామర్థ్యం అభివృద్ధి చెందుతుంది.

వృర్థాలతో పరికరాలు : ఇంట్లో నిరుపయోగంగా ఉన్న వస్తువులతో అందమైన కళాకృతులను రూపొందించటం నేర్పించాలి. పగిలిన గాజులతో దండలుగా తయారుచేయడం, చరవాణిలకు స్టాండులను తయారు చేయటం, అట్టముక్కలతో చిన్న ఆకారాలను గణిత నమూనాలను చేయించటం మంచిది.

ఉద్వేగాల నియంత్రణ : జీవితంలో ఎదురయ్యే ఒడిదుడుకులను ఎదుర్కోవటానికి ప్రధానంగా మన పిల్లల చేత వైకుంఠపాళీ ఆటను ఆడించటం మంచిది. తద్వారా వారికి గెలుపు ఓటములపై అవగాహన, కష్టం ఎదురైనప్పుడు నిలదొక్కుకోగలిగిన శక్తి, నష్టం ఎదురైనప్పుడు తట్టుకునే ధైర్యం, జీవితంలో ఏదైనా సాధించాలనే ఆసక్తి పెంపొందుతుంది.

శ్రమించే అలవాటు : శ్రమ జీవనాన్ని చిన్నతనం నుంచి అలవాటుగా మార్చాలి. పది సంవత్సరాల దగ్గర పడిన పిల్లలకు వారి దైనందిన కార్యక్రమాలను వారే చేసుకునేలా ప్రోత్సహించాలి. కౌమార దశలోని పిల్లలను అవసరమైతే బయట పనులకు పంపించటం ద్వారా మంచిచెడూ విచక్షణ తెలుస్తుంది. బయట పనులకు పంపటానికి వీలుకాని సందర్భంలో ఇంట్లో తోట పెంపకం పనులనైనా నేర్పాలి. తద్వారా పిల్లలు ఆరోగ్యంగా ఉండటంతోపాటుగా ప్రకృతిలో మమేకమవుతారు.

కళలపై ఆసక్తి : సంగీతం, చిత్రలేఖనం, నాట్యం, కవిత్వం, శిల్పనిర్మాణం వంటి వాటిలో శిక్షణ ఇప్పించాలి. చక్కని దస్తూరి కోసం చేతిరాత నేర్పించటం, పఠన అవగాహనపై చందమామ, ఇతర కథలను చదివించటం మేలు.

స్వీయ రక్షణ : స్వీయ రక్షణ కోసం కరాటే మార్షల్ ఆర్ట్స్ శిక్షణ ఇప్పించటం ద్వారా మానసిక ఆందోళనలు తగ్గుతాయి. ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. మానసిక ప్రశాంతత కోసం యోగా, ధ్యానం వంటి క్లాసులకు సైతం హాజరుకావొచ్చు.

# దోమలు పరార్!



వర్షాకాలం మొదలు కాబోతున్నది. వర్షాలతోపాటే దోమల బెడద పెరగనున్నది. వాటితో వ్యాధుల ముప్పు కూడా రాబోతున్నది. ఈ క్రమంలో బాల్కనీ, టెర్రస్‌పై కొన్నిరకాల మొక్కలను పెంచుకుంటే.. దోమలతో ఇబ్బంది తప్పుతుంది.

%వేప: ఎన్నో ఔషధ గుణాలు కలిగిన వేప.. సహజసిద్ధమైన పురుగుమందుగా పనిచేస్తుంది. ఇప్పటికీ ఊళ్లలో దోమలు, క్రిమికీటకాలను తరిమేసేందుకు వేపాకులను కాల్చి.. పొగబెడుతుంటారు. వేపనూనెతోనూ దోమలను తరిమికొట్టొచ్చు. కాబట్టి, మీ పెరటి తోటలో ఓ వేప మొక్కను నాటండి. ఇప్పుడు 'బోన్సాయ్' రూపంలోనూ వేప చెట్లు పెరుగుతున్నాయి. వాటిని బాల్కనీలో పెంచుకోండి.

లావెండర్: ఈ మొక్కల వాసన చాలా ఘాటుగా ఉంటుంది. దోమలను తరిమేస్తుంది. ఇంటి గుమ్మం, కిటికీల దగ్గర లావెండర్ మొక్కలను పెంచితే.. ఇంటికి కొత్త అందం రావడంతోపాటు దోమల బాధ కూడా తప్పుతుంది.

తులసి: వీటి ఆకుల నుంచి సుగంధమైన, ఘాటు వాసనలు వస్తాయి. ఇవి మనిషికి ఆరోగ్యాన్ని అందిస్తే.. దోమలకు అసహ్యంగా ఉంటాయి. అందుకే.. తులసి మొక్క ఉన్నచోట దోమలు వృద్ధిచెందవు. ఓ తులసి మొక్క పెంచడం వల్ల.. ఇల్లు మొత్తం ఔషధ గుణాలతో కూడిన గాలి వ్యాపిస్తుంది. ఆరోగ్యానికీ మేలుచేస్తుంది.

బంతి మొక్క: ఈ మొక్క నుంచి వచ్చే ఘాటు వాసనలు కూడా.. దోమల నిరోధకంగా పనిచేస్తాయి. దోమల మందుల్లోనూ బంతిపూల తైలాలను వాడతారు. అందుకే ఇంట్లో బంతి మొక్క పెంచడం చాలా ఉపయోగకరం.

నిమ్మగడ్డి: దోమలను తరిమికొట్టడంలో నిమ్మగడ్డి అద్భుతంగా పనిచేస్తుంది. ఇందులో ఉండే 'సిట్రోనెల్ల ఆయిల్'.. దోమల నివారణలో ముందుంటుంది. అందుకే.. దోమల మందుల్లోనూ ఈ నూనెను వాడుతారు. ఈ మొక్క ఆకులను కొద్దిగా నూరి.. ఆ వాసన ఇంట్లో వ్యాపించేలా చేస్తే.. దోమలు పారిపోతాయి.



# క్యాల్షియం లోపం.. ఆమెకు శాపం

వయసు పెరుగుతున్న కొద్దీ సాధారణంగానే అందరిలో క్యాల్షియం తగ్గుతుంది. దీంతో ఎముకలు బలహీనపడి,పటుత్వం కోల్పోవడం కూడా సహజమైన విషయమే. కాకపోతే ఈ సమస్య ఒకప్పుడు 60 ఏళ్లు దాటిన వారిలో కనిపించేది. ఈ మధ్యకాలంలో మాత్రం చిన్న వయసులోనే.. ముఖ్యంగా స్త్రీలలో ఎముకలు బలహీనంగా మారి కీళ్ల నొప్పులు, నడుం నొప్పి, అలసట వంటి సమస్యలు ఎదురవుతున్నాయి. సరైన పోషకాహారం తీసుకోకపోవడం, వ్యాయామం చేయకపోవడం, సూర్యరశ్మికి దూరంగా ఉండటం, క్యాల్షియం లోపం తదితర కారణాల వల్ల మహిళల్లో ఎముకలు బలహీన పడుతున్నాయి. దీన్నే బోన్‌లాస్ లేదా బోలు ఎముకల వ్యాధి అంటారు. బోన్‌లాస్ వ్యాధి రావడానికి గల ప్రధాన కారణాలు, వ్యాధి లక్షణాలు, నిర్ధారణ పద్ధతులు, చికిత్స పద్ధతులు మొదలైన అంశాలను నేటి ఊపిరిలో తెలుసుకుందాం.

ఎముకలు వాటి సాంద్రతను కోల్పోయి పటుత్వం తగ్గిపోతుంది. దీనినే 'బోలు ఎముకల వ్యాధి' లేదా 'బోన్‌లాస్' అంటారు. వైద్య పరిభాషలో 'ఆస్టియోపొరోసిస్' అనికూడా అంటారు. ఈ వ్యాధి పురుషుల కంటే స్త్రీలలోనే అధికంగా కనిపిస్తుంది. మహిళల్లో బోలు ఎముకల వ్యాధి సాధారణంగా సంభవించే వ్యాధిగా పరిగణిస్తారు. దీనికి కారణం రుతుస్రావం ఆగిపోవడం వల్ల హార్మోన్లలో కలిగే మార్పులు. ఎముకలు వాటి సాంద్రతను కోల్పోయి రంధ్రాలమయమై స్పాంజిలా తయారవుతాయి. ఇలా బలహీనపడిపోయిన ఎముకలు పటుత్వం కోల్పోయి విరిగిపోయే అవకాశాలు ఉంటాయి. ఆస్టియోపొరోసిస్ వ్యాధి రెండు రకాలు. ఒకటి ప్రైమరీ ఆస్టియోపొరోసిస్, రెండోది సెకండరీ ఆస్టియోపొరోసిస్.

ప్రైమరీ ఆస్టియోపొరోసిస్: రోగికి ఎలాంటి ఇతర వ్యాధులు లేకున్నా వచ్చే బోన్‌లాస్ వ్యాధిని ప్రైమరీ ఆస్టియోపొరోసిస్ అంటారు. ఇది ఎముక ఏర్పడటం తగ్గిపోవడం, రిసాప్షన్ వల్ల వస్తుంది. ప్రైమరీ ఆస్టియోపొరోసిస్ వ్యాధిని%ౌ% 'పోస్ట్ మెనోపాజ్ ఆస్టియోపొరోసిస్', 'సెనైల్ ఆస్టియోపొరోసిస్' అని రెండు రకాలుగా విభజించారు.

1. పోస్ట్ మెనోపాజ్ ఆస్టియోపొరోసిస్: ఈ వ్యాధి స్త్రీలలో అధికంగా కనిపిస్తుంది. పోస్ట్ మెనోపాజ్ అంటే మహిళల్లో రుతుస్రావం ఆగిపోవడం. ఈ దశలో కలిగే హార్మోన్ల మార్పిడి వల్ల బోన్ రిసాప్షన్‌కు గురవుతుంది. ఫలితంగా క్యాల్షియం ఎముకలలో నుంచి శరీరంలోకి వచ్చేసి ఎముకలు బలహీనపడతాయి. అంటే ఎముకల్లో ఉన్న క్యాల్షియం నిలువలు తగ్గిపోతాయన్నమాట. సాధారణంగా మహిళల్లో 50 ఏళ్లు దాటుతున్న సమయంలో ఈ దశ మొదలవుతుంది. ఈ వయసులోనే పోస్ట్ మెనోపాజ్ ఆస్టియోపొరోసిస్ వ్యాధి వచ్చే అవకాశాలు అత్యధికం. ఈ మధ్యకాలంలో కొందరు మహిళలు 50 ఏళ్లలోపే పోస్ట్ మెనోపాజ్ ఆస్టియోపొరోసిస్‌కు గురవుతున్నారు.

కారణాలు: ఈ మధ్యకాలంలో 78 శాతం మహిళల్లో 50 ఏళ్ల వయసు లోపే ఆస్టియోపొరోసిస్ (బోలు ఎముక వ్యాధి), ఆర్థరైటిస్ (కీళ్లనొప్పులు) సమస్యలకు గురవుతున్నారు. దీనికి రెండు ప్రధాన కారణాలు ఉన్నాయి. మొదటిది స్త్రీలు తమ ఆరోగ్య సంరక్షణపై దృష్టిపెట్టకపోవడం. రెండోది 45- 50 ఏళ్ల మధ్య వయసులోనే రుతుక్రమం ఆగిపోవడం. సాధారణంగా ఈ వయసులో ఈస్ట్రోజన్స్ (స్త్రీల లైంగిక హార్మోన్లు) తగ్గిపోతుంటాయి. ఫలితంగా మెనోపాజ్‌కు దగ్గరవుతున్న (రుతుక్రమానికి దూరమవుతున్న) మహిళల్లో ఎముకలు పటుత్వం కోల్పోయి, బలహీనమవడం తీవ్రమవుతుంది. కొంతమందిలో మాత్రం మెనోపాజ్‌తో సంబంధం లేకుండానే నడివయసులో వివిధ కారణాల వల్ల బోలు ఎముక వ్యాధి వస్తుంటుంది. దానికి కారణాలు%ౌ

శరీరంలో క్యాల్షియం తగ్గిపోవడం. డి- విటమిన్ లోపం. తినే ఆహారంలో పోషక విలువలు లేకపోవడం. వ్యాయహామం చేయకపోవడం. మద్యపానం, ధూమపానం అలవాట్లు. నియంత్రణలేని థైరాయిడ్, మధుమేహం.

అధికంగా స్టెరాయిడ్స్ వాడటం, ఫిట్స్‌కు యాంటి ఎపిలెప్సి మందులు అధికంగా వాడటం.

2. సెనైల్ ఆస్టియోపొరోసిస్: సెనైల్ ఆస్టియోపొరోసిస్ వ్యాధి వయసుతో ముడిపడి ఉంటుంది. ఇది స్త్రీ, పురుషులు ఇద్దరిలోనూ వస్తుంది. సాధారణంగా మనిషి పుట్టినప్పటి నుంచి వయసు పెరిగే కొద్దీ ఎముకల్లో ఎదుగుదల ఉంటుంది. ఇది 30 ఏళ్ల వరకు ఉంటుంది. ఆ తర్వాత తగ్గిపోతుంది. ఎముకలు పటిష్ఠంగా ఎదగాలంటే అందుకు సరిపడా డి-విటమిన్, క్యాల్షియం కావాలి. మనం తినే ఆహారం ద్వారా క్యాల్షియం లభిస్తుంది. డి- విటమిన్ సూర్యరశ్మి ద్వారా అధికంగా దొరుకుతుంది. అయితే, 70 ఏళ్ల వయసు వచ్చేసరికి బోన్ ఫార్మేషన్ (ఎముక ఏర్పడే క్రమం) తగ్గిపోతుంది. దీంతో ఎముకలు క్రమంగా బలహీనపడతాయి. ఫలితంగా 70 ఏళ్లు దాటిన వారిలో ఆస్టియోపొరోసిస్ రావడం సహజం.

పీక్ బోన్ మాస్‌తో: సెనైల్ ఆస్టియోపొరోసిస్, పోస్ట్ మెనోపాజ్ ఆస్టియోపొరాసిస్ సమస్యలను అధిగమించాలంటే 'పీక్ బోన్ మాస్' అనేది చాలా కీలకం. పీక్ బోన్ మాస్ అంటే ఎముకల సాంద్రత గరిష్ఠ స్థాయికి చేరుకోవడం. స్త్రీలు, పురుషులు ఇద్దరిలోనూ వయసు పెరిగే కొద్దీ ఎముకలు ఎదుగుతుంటాయి. వాటి నిర్మాణం బలపడుతుంది. 30 ఏళ్ల నాటికి గరిష్ఠ స్థాయికి చేరుకుంటుంది. ఒక్కమాటలో చెప్పాలంటే 30 ఏళ్ల వయసు వరకు ఎముకల్లో క్యాల్షియం నిల్వలు అధిక మొత్తంలో డిపాజిట్ అవుతుంటాయి. అందుకే ఈ వయసులో ఏర్పడిన ఎముకల ఎదుగుదలను బ్యాంక్ డిపాజిట్‌లా భావిస్తారు. దీనివల్ల ఏర్పడిన ఎముకల పటుత్వం మహిళల్లో మెనోపాజ్ తర్వాత, పురుషుల్లో 70 ఏళ్లు దాటిన తర్వాత ఏర్పడే ఆస్టియోపొరోసిస్ సమస్యను అధిగమిస్తుంది. అంటే సెనైల్ దశలో బోన్ ఫార్మేషన్ తగ్గిపోయినప్పుడు పీక్ బోన్ మాస్ ఉపయోగపడుతుంది అన్నమాట. దీనివల్ల ఆస్టియోపొరోసిస్ బాధ నుంచి తప్పించుకోవచ్చు. పీక్ బోన్ మాస్ ప్రధానంగా నాలుగు అంశాలపై ఆధారపడి ఉంటుంది.

1. పౌష్టికాహారం, 2. శారీరక శ్రమ, 3. జన్యుపరమైన కారకాలు, 4. గొనాడల్ యాక్టివిటీస్.. అంటే కొన్ని రకాల హార్మోన్ల పనితీరు.

పీక్ బోన్ మాస్ సమృద్ధిగా ఉండాలంటే: వయసు పెరిగేకొద్దీ ఎముకల్లో క్యాల్షియం నిల్వలు అధిక స్థాయిలో జమ అవుతుంటాయి. అతి తక్కువ స్థాయిలో విత్‌డ్రా అవుతాయి. 30 ఏళ్ల వరకు ఇలా జరుగుతుంది. ఆ తర్వాత ఎముకల్లో క్యాల్షియం జమ కావడం క్రమంగా తగ్గుతుంది. విత్‌డ్రా కావడం పెరుగుతుంది. ఎముకల్లో క్యాల్షియం నిల్వలు అధికంగా ఉండాలంటే బాల్య దశ నుంచే పౌష్టికాహారం, సరిపడా క్యాల్షియం అందించే ఆహారంతోపాటు చర్మానికి సూర్యరశ్మి తగిలేలా పిల్లలను రోజూ ఎండలో కనీసం 20 నిమిషాల పాటు ఉంచాలి. దీనివల్ల విటమిన్- డి సమృద్ధిగా లభిస్తుంది. వీటితోపాటు శరీరానికి మంచి వ్యాయామం కల్పించే ఆటలు ఆడిపించాలి. ఫలితంగా 30 ఏళ్లు వచ్చేటప్పటికి వారిలో పీక్ బోన్ మాస్ సమృద్ధిగా ఏర్పడుతుంది. అయితే, సాధారణంగా మహిళల్లో ఈ 'పీక్ బోన్ మాస్' తక్కువగా ఉంటుంది. అందుకే వారు చిన్నతనం నుంచే పౌష్టికాహారంపై ఎక్కువగా దృష్టిపెట్టాలి.

సెనైల్ ఆస్టియోపొరోసిస్ లక్షణాలు: ఇది నిశ్శబ్ద మహమ్మారి (సైలెంట్ ఎపిడెమిక్). ఎముకలు విరిగే వరకు తెలియదు. వెన్నుపూస వంగిపోతుంది.

రోగి ఎత్తు తగ్గిపోతుంది. సెకండరీ ఆస్టియోపొరోసిస్. కొన్ని రకాల జబ్బుల కారణంగా వచ్చే బోలు ఎముకల వ్యాధిని 'సెకండరీ ఆస్టియోపొరోసిస్' అంటారు. లుకేమియా, డయాబెటిస్, ఉదరకుహర వ్యాధి, హైపర్ థైరాయిడిజం, మూత్రపిండ వ్యాధి, అనోరెక్సియా, ఆస్టియోజెనెసిస్, సిస్టిక్ ఫైబ్రోసిస్ వంటి వ్యాధులతో బాధపడే వారికి సెకండరీ ఆస్టియోపొరోసిస్ వచ్చే అవకాశాలు ఎక్కువ. ఈ వ్యాధి పిల్లల్లోనూ కనిపిస్తుంది. పిల్లల్లో కనిపించే దాన్ని 'జువెనైల్ ఆస్టియోపొరోసిస్' అని పిలుస్తారు.

నిర్ధారణ పరీక్షలు: ఆస్టియోపొరోసిస్‌ను గుర్తించేందుకు ముందుగా రోగి ఆరోగ్యస్థితిపై వైద్య పరీక్ష చేయాల్సి ఉంటుంది. ఆ తర్వాత వారి కుటుంబలో ఎవరికైనా ఈ వ్యాధి ఉందా అనే విషయం తెలుసుకోవాలి. అనంతరం రోగికి 'డెక్సా స్కాన్' ద్వారా ఏ రకమైన ఆస్టియోపొరోసిస్ వచ్చిందో కచ్చితంగా నిర్ధారించవచ్చు. ప్రపంచ ఆరోగ్య సంస్థ మార్గదర్శకాల ప్రకారం ఈ వ్యాధిని టి-స్కోర్ ద్వారా నిర్ధారిస్తారు.

టి- స్కోర్ ప్లస్ 1 నుంచి మైనస్ 1 మధ్యలో ఉంటే అది నార్మల్. వ్యాధి లేనట్టు. టి- స్కోర్ మైనస్ 1 నుంచి మైనస్ 2.5 మధ్యలో ఉంటే ఆస్టియోఫీనియా ఉన్నట్టుగా పరిగణిస్తారు. ఈ దశలోని రోగులకు సులభంగా చికిత్స చేయవచ్చు.

టి- స్కోర్ మైనస్ 2.5 కంటే తక్కువగా ఉంటే వారికి ఆస్టియోపొరోసిస్ వ్యాధి ఉన్నట్టు. టి- స్కోర్ మైనస్ 2.5 కంటే తక్కువగా ఉండి రోగిలో బోన్ ఫ్రాక్చర్ ఉంటే దాన్ని సివియర్ ఆస్టియోపొరోసిస్‌గా పరిగణిస్తారు. అంటే వ్యాధి తీవ్ర దశకు చేరినట్టుగా భావించవచ్చు.

ముందస్తు జాగ్రత్తలు: వయసుకు సరిపడా క్యాల్షియం తీసుకోవాలి. సరిపడా విటమిన్- డి కోసం 20 25 నిమిషాలపాటు చర్మానికి సూర్యరశ్మి తగిలేలా చూసుకోవాలి. తగినంత వ్యాయామం చేయాలి. లక్షణాలు కనిపించిన వెంటనే సకాలంలో వైద్యులను సంప్రదించాలి. 40 ఏళ్లు దాటిన మహిళలు క్రమం తప్పకుండా ఎముకల ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ఉత్తమం.

చికిత్స పద్ధతి: పోస్ట్ మెనోపాజ్ ఆస్టియోపొరోసిస్ రోగులకు హార్మోనల్ రీప్లేస్‌మెంట్ థెరపీ (హెచ్‌ఆర్‌టీ) ద్వారా చికిత్స అందిస్తారు. ఇదికాకుండా పారా థైరాయిడ్ హార్మోన్ ద్వారా కూడా చికిత్స అందించవచ్చు. ఈ చికిత్స పోస్ట్ మెనోపాజ్ ఆస్టియోపొరోసిస్‌తో పాటు సెనైల్ ఆస్టియోపొరోసిస్ రోగులకు సైతం ఇవ్వవచ్చు. ఈ చికిత్సలో ఇచ్చే హార్మోన్ల వల్ల ఎముక నుంచి క్యాల్షియం బయటకు పోకుండా అడ్డుకోవడం జరుగుతుంది. ఫలితంగా ఆస్టియోపొరోసిస్‌ను నియంత్రించవచ్చు. ఇది నిశ్శబ్ద మహమ్మారి కాబట్టి, వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలి. జీవన విధానంలో ఆరోగ్యకరమైన మార్పులు చేసుకోవడం ద్వారా ఆస్టియోపొరోసిస్ ముప్పు తప్పించుకోవచ్చు.

ఇలా మొదలవుతుంది: ఎవరిలోనైనా ఎముకల సాంద్రత క్షీణిస్తుంటే వారిలో బోలు ఎముకల వ్యాధి మొదలైనట్టుగా భావించాలి. దీనిని ప్రారంభ దశగా పరిగణిస్తారు. ఎముకలు వెంటనే వాటి సాంద్రతను కోల్పోవు. అందుకు కొంత సమయం పడుతుంది. ఈ దశలో రోగిలో ఎలాంటి లక్షణాలు అంతగా బయటపడవు. ఏదైనా గాయమైనప్పుడో, కిందపడినప్పుడు ఏర్పడినపగుళ్ల వల్లనోవ్యాధిలక్షణాలు బయటపడతాయి.

# విశ్వహిందూ పరిషత్ ఆవిర్భావ వేడుకలు ముఖ్య అతిథిగా శ్రీశ్రీశ్రీ విశోఖ తీర్థ స్వామి



**డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్‌పల్లి టౌన్**

జగిత్యాలజిల్లా మెట్‌పల్లి పట్టణంలోని కాది హనుమాన్ మందిరంలో 62 వ విశ్వహిందూ పరిషత్ ఆవిర్భావ వేడుకలు ఘనంగా మంగళవారం జరిగాయిహౌఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ సత్యానంద ఆశ్రమం శ్రీ శ్రీ శ్రీ విశోఖ తీర్థ స్వామిహౌహౌహాజరై ప్రసంగించారుహౌహౌధర్మో రక్షతి రక్షితహౌహౌధర్మాన్ని మనం ఆచరిస్తే ఆ ధర్మం మనల్ని రక్షిస్తుందిహౌహౌప్రతి ఒక్కరూ ధర్మరక్షణకు కంకణ బద్ధులై ముందుండాలని వారు కోరారు వినాయక నవరాత్రులలో భక్తి పాటలుహౌహౌభజనలు చేయాలని అశ్లీల పాటలకు తావు ఇవ్వద్దని వారు కోరారుహౌహౌవిశ్వహిందూ పరిషత్ ను 1964 శ్రీకృష్ణ జన్మాష్టమి రోజు విహెచ్పి ఆర్ఎస్ ఎస్ ద్వితీయ సర్ సంఘచాలక్ పూజనీయ మాధవరావు సదాశివరావుహౌహౌగోల్ వర్కర్ శ్రీ గురూజీహౌహౌస్థాపించారుహౌహౌఈ కార్యక్రమంలో గోనే భూమయ్యహౌహౌవిహెచ్పిహౌహౌజిల్లా ఉపాధ్యక్షులు పోహార్ తుకారాంహౌహౌపట్టణ అధ్యక్షులు సత్యనారాయణహౌహౌజిల్లా ధర్మచార్య సంపర్క్ ప్రముఖ్ మర్రి భాస్కర్హౌహౌగుంటుక గంగాధర్హౌహౌముక్క నరేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# దళిత స్పీకర్‌ను అవమానపరచిన తాత మధును భర్తరఫ్ చేయాలి



**బుర్ర రవి ప్రత్యక్ష సాక్షి పెగడపల్లి మండలం**

జగిత్యాల జిల్లాపెగడపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిన్నటి రోజున తెలంగాణ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా అసెంబ్లీ ఆవరణలో టిఆర్ఎస్ పార్టీ చేసిన ఆందోళనలో అక్కడ ఉన్నటువంటి పోలీసు బలగాలు నల్లటి దుస్తుల మీద మీరు రాసుకున్న రాతలతోని అసెంబ్లీలోకి ప్రవేశం లేదని తెలియజేయగా అక్కడ టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు పోలీసులపైనే దురుసుగా ప్రవర్తిస్తూ పోలీసు అధికారులను తోసి వేయడం జరిగింది అక్కడున్నటువంటి మహిళ పోలీసుల ముందు బాధ్యత గల శాసనసభ్యుల పదవిలో ఉండి ఒంటిపై ఉన్న టీ షర్టులను విప్పి పరుష పదజాలం వాడుకుంటూ మహిళా పోలీసులను అవమానించడం జరిగింది..

మరియు వారి అధినాయకుడు కేసిఆర్ ఇచ్చిన సూచనలతోని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు మొదటి నుంచి దళిత వ్యతిరేకులు కాబట్టి వారికి ఉన్నటువంటి ఆదేశాల ప్రకారం గౌరవప్రదమైన స్థానంలో ఉన్నటువంటి అసెంబ్లీ స్పీకర్ ని తాత మధు అను ఎమ్మెల్సీ మీకు మమ్మల్ని ఆపే అధికారం ఆ స్పీకర్ లంజకొడుకు ఇచ్చాడా అంటూ తిట్టడం జరిగింది ఇట్టి సంఘటన యావత్ దళిత సమాజాన్ని అవమానిస్తూ కించపరచడం జరిగింది దానికి నిరసనగా పెగడపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేసీఆర్ దిష్టి బొమ్మ దహనం చేసి పెగడపెల్లి పోలీస్ స్టేషన్ లో తాత మధుపై పిర్యాదు ఇవ్వడం జరిగింది..

ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు కడారి తిరుపతి, మార్కెట్ కమిటీ అధ్యక్షులు బుర్ర రాములు గౌడ్,సర్పంచు లు ఓరుగల అరుణ శ్రీనివాస్,బండారి మణెమ్మ శ్రీనివాస్,సంధి రాజమణి మల్లారెడ్డి,రమేష్ నాయక్, మ్యాకల అంజమ్మ మల్లయ్య,మ్యాక శ్రీవాణి సుధాకర్ రెడ్డి,కాశవేణి కుమార్, ఉప సర్పంచ్ లు శ్యామ్ సుందర్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు,చెట్ల కిషన్,చాట్ల విజయభాస్కర్, లింగంపెల్లి మహేష్, బాలుసానీ శ్రీనివాస్ గౌడ్,మన్నే గంగరాజాం,శ్రీరాం అంజయ్య,అజ్మీరా అంజి నాయక్,మాజీ సర్పంచులు,ఇస్లావత్ రవి నాయక్,కొత్త శ్రీనివాస్,మాజీ ఎంపిటిసి లు ఎలగొండ కృష్ణహరి, మందపెల్లి అంజయ్య,ఎస్సి సెల్ అధ్యక్షులు దీకొండ మహేందర్,నాయకులు చాట్ల ప్రశాంత్,వడ్లురి ప్రవీణ్,తడగొండ రాజు,ములే రాంరెడ్డి,తడగొండ కుమార్, తడగొండ తిరుపతి,జితేందర్ గౌడ్, తడగొండ లక్ష్మణ్,కొత్తూరి విష్ణు,ఆత్మకూరి అశోక్,బాలే శేఖర్,తోట విష్ణు,సుంకే దుర్గా ప్రసాద్, ముదుగంటి పవన్ రెడ్డి,సంతోష్ రెడ్డి, లింగంపెల్లి సత్తయ్య, దావుల మహేష్ మేడపట్ల రాజయ్య,మల్యాలఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# మొక్కల పంపిణీ కార్యక్రమం ముఖ్య అతిథిగా మెట్‌పల్లి మున్సిపల్ కమిషనర్..



**డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్‌పల్లి టౌన్**

జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పట్టణంలోని 2,12,25,వార్డులలో మంగళవారం ఘనంగా మొక్కల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మెట్‌పల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్ వార్డు ప్రజలకు మొక్కలను పంపిణీ చేశారు ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ పెరుగుతున్న కాలుష్యాన్ని అరికట్టడానికి, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలిహౌహౌపచ్చని వాతావరణం అందించడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించే బాధ్యతను ప్రజలు తీసుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు జక్కం లక్ష్మి సుమయ తబస్సుంహౌహౌనాయకులు జావిద్ ముఖిమ్ పూదరి సుధాకర్ గౌడ్ విష్ణువర్ధన్హౌహౌజక్కం బాబు సానిటరీ ఇన్స్పెక్టర్ సురేష్ నాయక్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు ముజీబ వార్డు ఆఫీసర్స్ అధికారులు సిబ్బంది వార్డు ప్రజలు మరియు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అర్హులైన బీసీ మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు..




**టి.సత్యనారాయణ గౌడ్ ప్రత్యక్షసాక్షి రిపోర్టర్ మంథని రూరల్**

తెలంగాణప్రభుత్వంప్రతిష్టాత్మగా అమలు చేస్తున్న "ఇందిరమ్మ కుట్టు మిషన్ పథకం" ద్వారా అర్హులైన వెనుకబడిన తరగతులకు (బీసీ) చెందిన మహిళలకు ఆటోమేటిక్ కుట్టు మిషన్లను 100 శాతం సబ్సిడీతో అందించేందుకు చర్యలు చేపట్టింది.. ఈ మేరకు పెద్దపల్లి జిల్లా కలెక్టర్ చైర్మన్ (బీసీడీడీ ) శ్రీ కోయ శ్రీ హర్ష, ఐఏఎస్ సెప్టెంబర్ 2, 2026న ఉత్తర్వులు జారీ చేశారు. ఈ పథకం ద్వారా పేద, నిరుద్యోగ మరియు అర్హత కలిగిన బీసీ మహిళలకు స్వయం ఉపాధి కల్పించడంతో పాటు వారి ఆర్థిక స్వావలంబనను పెంపొందించడం, ఆదాయ అవకాశాలను విస్తరించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా పేర్కొన్నారు. అర్హత కలిగిన మహిళలు తేది : 15.09.2026 రోజుల లోపు టిజిఓబిఎమ్ స్ వెబ్ దరఖాస్తు చేసుకొని మంథని మున్సిపల్ కార్యాలయం నందు దరఖాస్తులు అందజేయ గలరని కోరుచున్నాము. దరఖాస్తుదాలు బీసీ వర్గానికి చెందినవారై, 18 నుంచి 55 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉండాలి. గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక కుటుంబ ఆదాయం రూ. 1.50 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ. 2 లక్షలకు మించకూడదు. కుటుంబానికి ఒక్క కుట్టు మిషన్ యూనిట్ మాత్రమే మంజూరు చేస్తారు, తెల్ల రేషన్ కార్డు/ఆహార భద్రత కార్డు, ఆదాయ ధ్రువీకరణ పత్రం, ఆధార్, వయస్సు ధ్రువీకరణ పత్రం, టైలరింగ్ నైపుణ్య ధ్రువీకరణ వంటి పత్రాలను పరిశీలించనున్నారు. మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై ప్రత్యేక సమావేశం




**టి. సత్యనారాయణ గౌడ్ ప్రత్యక్షసాక్షి రిపోర్టర్ మంథని రూరల్**

పెద్దపెల్లి సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలో మంగళవారం గోదావరి పుష్కరాలు ఏర్పాట్లపై ప్రజాప్రతినిధులు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ రెవిన్యూ అధికారులు మరియు మున్సిపల్ కమిషనర్ మనోహర్ రెడ్డి. మంథని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి వివిధ దేవాలయాలకు సంబంధించిన చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 12న జాతీయ మెగా లోక్ అదాలత్ వినియోగించుకోండి..

## మట్ట సరిత జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ సెక్రెటరీ




**కుమారస్వామి ప్రత్యక్ష సాక్షి స్టాఫ్ రిపోర్టర్ జగిత్యాల**

జాతీయ న్యాయ సేవా అధికార సంస్థ, ఢిల్లీ మరియు తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ, హైదరాబాద్ వారి ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, జగిత్యాల వారి ఆధ్వర్యంలో జిల్లా లోని అన్ని కోర్టులలో తేదీ 12.09.2026 నాడు జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుంది. ఈ జాతీయ లోక్ అదాలత్ లో రాజీ పడదగిన క్రిమినల్ కేసులు, సివిల్ దావాలు, కుటుంబ తగాదాలకు సంబందించిన కేసులు, చెక్కు బౌన్స్ కేసులు, మోటార్ వెహికల్ చట్టం కు సంబందించిన కేసులు, బ్యాంకు కేసులు మరియు చిట్ ఫండ్ కేసులను ఇరుపక్షాల సమ్మతితో పరిష్కరించబడును. కావున కక్షి దారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని, తేదీ 12.09.2026 నాడు జాతీయ లోక్ అదాలత్ లో మీ యొక్క కేసులను పరిష్కరించుకోగలరని జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ సెక్రటరీ మట్ట సరిత తెలిపారు.

# స్పీకర్‌ను దూషించిన ఎమ్మెల్సీ తాత మధును శాసనమండలి నుండి తొలగించాలి



**టి. సత్యనారాయణ గౌడ్ ప్రత్యక్ష సాక్షి మంథని రూరల్**

కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో మంథని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దపెల్లి జిల్లా మంథని పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ప్రధాన రోడ్డుపై మంగళవారం బైఠాయించి మరియు డప్పులతో నిరసన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయిలి ప్రసాద్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుదుదుల వెంకన్న, ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మంథని రాకేష్, జిల్లా ప్రధాన కార్య దర్శి జనగామ నర్సింగరావు, గ్రామ శాఖ అధ్యక్షులుచంద్రు రాజమల్లు, మాట్లాడుతూ

వర్షాకాలం తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు సోమవారం నిన్నటి రోజున నుండి ప్రారంభం కాగా గౌరవ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ తాత మధు చేసిన అనుచిత వ్యాఖ్యల ను తీవ్రంగా ఖండిస్తున్నా మని అతడిని వెంటనే శాసనమండలి నుండి తొలగించాలని అన్నారు. అసెంబ్లీ వద్ద బిఆర్ఎస్ పార్టీ శాసనసభ్యులు చేసిన హంగామా అంతా ఇంతా కాదని వారికి కాంగ్రెస్ ప్రభుత్వం ను విమర్శించడం అలవాటైపోయిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతి నిధులు, మాజీ ప్రజాప్రతి నిధులు, కాంగ్రెస్ పార్టీ దళిత నాయకులు మున్సిపల్ కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు, గ్రామ సర్పంచ్లు, ఉప సర్పంచ్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, అన్ని విభాగాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# తాత మధు, నవీన్ రెడ్డిలపై చర్యలు తీసుకోవాలి : సోమయ్య



**దొంతి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మల్లాపూర్**

మల్లాపూర్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ మండల కార్యాలయంలో మండల అధ్యక్షులు మాట్ల సోమయ్య విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోమవారం రోజున అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు ప్రారంభం అవుతున్నన నేపథ్యంలో టిఆర్ఎస్ నాయకులు తాతా మధు స్పీకర్ పై మాట్లాడిన తీరు విస్మయాన్ని కలిగిస్తుందని తెలియజేశారు. ఉన్నత హోదాలో ఉండి ప్రజలకు ఆదర్శంగా ఉండాల్సిన వ్యక్తులు ఈ రీతిగా మాట్లాడడం సరికాదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో విమర్శలు సహజమేనని అవి అందరికీ ఆమోదయోగ్యమైన రీతిలో మాట్లాడాల్సి ఉంటుందని, అది రాజ్యాంగ హక్కుని తెలియజేశారు. కానీ ఈ విధంగా మాట్లాడటం సమంజసం కాదని ఇలాంటి వ్యక్తులపై కఠిన చర్యలు త తీసుకోవాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి విన్నవించుకుంటున్నామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు జిల్లా ఉపాధ్యక్షులు పోంద్ర శ్రీనివాసరెడ్డి వెంకట్రావుపేట సర్పంచ్ కనుముల వెంకటేష్ ముత్యంపేట సర్పంచ్ తేలు నరేష్, ఏఎంసి వైస్ చైర్మన్ ఇట్టేటి నారాయణరెడ్డి, మల్లాపూర్ ఉపసర్పంచ్ గడ్డం సోమారెడ్డి,నాయకులు ముద్దం రాజేందర్ రెడ్డి, గున్నాల శ్రీనివాస్, రొండ్ల రాజారెడ్డి, బేతి జగన్ రెడ్డి, మిట్టపల్లి జీవన్ రెడ్డి,షబ్బీర్, కొత్తపెల్లి నవీన్,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఉన్నారు.

# తప్పుల తడకగా సర్..

## దొగ్గలి శ్రీధర్ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి



**(ప్రత్యక్ష సాక్షి, కరీంనగర్ టౌన్)**

తప్పులు తడకగా సర్ ఉందని తిరిగి సర్వే చేయాలని రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ ను జిల్లా బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ కోరారు ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ సర్లో సర్వేలో లోపాలున్నవి నోటీసుల పేరిట ఎలాంటి క్లారిటీ లేకుండా ఇస్తున్నారు అలాగే వయసు తక్కువగా తల్లితండ్రుల పేర్లు తప్పుగా వస్తున్నాయి. ఎప్పుడోచనిపోయిన వ్యక్తులకు పుట్టిన తేదీని సర్ లో ప్రచురించడం విడ్డూరమని , సర్వే నిర్వహించిన బి ఎల్ వో లు , రెవెన్యూ సిబ్బంది ఏ బేస్ మీద వ్రాసి ఇచ్చారు క్లారిటీ ఇవ్వాలని కోరారు. క్లారిటీ ఇవ్వకపోగా తిరిగి బిఎల్వోలు రెవెన్యూ సిబ్బంది వీటిని సవరించాలని ఓటర్లు కు నోటీసులు ఇస్తున్నారు. అలాంటి నోటీసులు కూడా సరైన రీతిలో ఓటర్లకు ఇవ్వడం లేదు కాబట్టి తిరిగి రీ సర్వే నిర్వహించి ఎలాంటి ఇబ్బంది లేకుండా ఓటర్ నమోదును ప్రక్రియను చేయాలని రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ కు సమన్వియంగా కోరడం జరిగింది...

# స్కూల్ యూనిఫామ్స్ పంపిణీ చేసిన సర్పంచ్..





**బుర్ర రవి ప్రత్యక్ష సాక్షి పెగడపల్లి మండలం**

జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం రాములపల్లి గ్రామంలోని రాంనగర్ ప్రభుత్వ పాఠశాల నందు ఈరోజు ప్రభుత్వం అందించిన కొత్త యూనిఫామ్స్ విద్యార్థులకు సర్పంచ్ అమీరిశెట్టి లక్ష్మీనారాయణ( మల్లారెడ్డి) గారు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి స్వప్న ఫీల్డ్ అసిస్టెంట్ రజిత వివో ఏ గడ్డం జల మరియు గ్రామ వార్డ్ మెంబర్లు మహేశుని శంకరయ్య బుర్ర ప్రవీణ్ పురం శెట్టి చిన్నరాజు కారోబరి నీలం మల్లయ్య మరియు పాఠశాలఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది

# అసెంబ్లీ ముట్టడి అడ్డుకున్న పోలీస్..




**లక్ష్మణ్ ప్రత్యక్ష సాక్షి**

నిన్న బిఆర్ఎస్ ఎమ్మెల్యే ల పైన అక్రమ కేసులు మహిళా ఎమ్మెల్యే అని చూడకుండా పోలీస్ వారు చేసిన దౌర్జన్యం నిరసనగా ఈరోజు ఛలో అసెంబ్లీ అని కేటీర్ . మంథని మాజీ ఏమ్మెల్యే పుట్ట మధుకర్ ఆదేశాల మేరకు ఈరోజు ఛలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమనీకి వెళ్లకుండా మంథని పోలీస్ వాళ్ళు ముందస్తు బిఆర్ఎస్ నాయకులను అరెస్ట్ చేయటం జరిగింది.

printed,published and owned by Kandukuri Parameshwar Rao, printed at Rimsha printers,. H .no 5-16/1, Algunoor,Mandal Thimmapur, Dist Karimnagar (TS) place of Publication H.NO.1-2-31/4/B/1 krishna nagar jagital dist(TS).cell no.99892 88546, Editor K.Parameshwar rao. RNI No.APTEL/2011/38267. kprao1961@gmail.com